

2లో

## జమ్మూ ఉగ్రదాడి మృతులకు కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సంతాపం


# RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844


ఎప్రియల్ : 24 గురువారం సంపుటి : 29 సంచిక : 94


## కాశ్మీర్ ఉగ్రదాడి కి నిరసన గా హిందూ సంఘాల ర్యాలీ



అగ్ని న్యూస్, మార్కాపురం (ఏప్రిల్ 23): కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడి కి నిరసనగా మార్కాపురం లో హిందూ సంఘాల నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు.కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టి మృతి చెందిన వారికి నివాళి అర్పించారు.స్థానిక గడియార స్థంభం సెంటర్ నుంచి దాదాపు వంద మంది హిందూ సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాకిస్థాన్ డౌన్ డౌన్ అంటూ నినదించారు. ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా కాల్చి పారేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పాకిస్థాన్ జెండా లను దహనం చేశారు. ర్యాలీ అనంతరం నాయకులు మాట్లాడుతూ కాశ్మీర్ ఉగ్రదాడి పై ప్రతీకారం తీర్చుకోవాలని కోరారు. హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేదిక రాష్ట్ర నాయకులు వెంకట్, సుబ్బు శ్రీధర,విహెచ్పి నాయకులు వీరా రావు, హరిహర రావు, బీజేపీ నాయకులు కృష్ణారావు,బొంతల కృష్ణ, శాసనాల సరోజిని, జివి రెడ్డి,ఆరెస్సెస్ నాయకులు గోపాల్, శ్రీనివాస్, విశ్వం, రామకృష్ణ, అంజిరెడ్డి, మేడా ప్రసాద్, చరణ్, మాజీ సైనికులు సాయి తదితరులు పాల్గొన్నారు.

## జమ్మూ ఉగ్రదాడి మృతులకు జనసేన పార్టీ నివాళి



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్23): జమ్ము కాశ్మీర్ లోని బైసారన్ దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు తెగబడి 28 మందిని కాల్చివేయడాన్ని ఖండిస్తూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ జనసేన పతాకాన్ని అవనతం చేసి మృతులకు సంతాపం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, ఉమ్మడి రవీంద్ర, బెల్లంకొండ రామకృష్ణ, బెల్లంకొండ గోపి, షఫీ, శివ సింగ్, వీర మహిళలు పూజా లక్ష్మి, వాసవి, జిల్లా ప్రోగ్రామ్కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు, రాచకొండ మణికంఠ, నాసరయ్య, షాకీర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టం సారాంశ వివరణ కరపత్రాల విడుదల



అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 23): వక్ఫ్ సవరణచట్టం 2025 సారాంశం వివరణ కరపత్రాలను మార్కాపురం బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ ఆఫీసులో మార్కాపురం అసెంబ్లీ ఇన్చార్జ్ పివి కృష్ణారావు ఆధ్వర్యంలో విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి ముస్లిం మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ షబానా మాట్లాడుతూ ఈ సవరణ చట్ట విషయంలో ముస్లిం ప్రజలు అనుమానాలు నివృత్తి చేయుట కొరకు అవగాహన సదస్సులు రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి మండల స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ చట్టం అమలైతే పేద ముస్లిం లందరికీ న్యాయం జరిగే వారి విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలకు మెరుగుపడుతుందని కొందరు చైనా పాకిస్తాన్ సిద్ధాంతవాదులు ముస్లిమ్ను తప్పుదోవ

2లో

## 10 వ తరగతి ఫలితాలలో

## ఓం సాయి వికాస్ విద్యానికేతన్ విద్యార్థుల విజయభేరి





అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్23):10 ఫలితాలలో ఓం సాయి వికాస్ విద్యానికేతన్ ఆణిముత్యాలు సంచలనం సృష్టించి తమ సత్తా చాటారని పాఠశాల కరస్పాండెంట్ పివి శ్రీనివాస రావు తెలిపారు.పరీక్ష కు హాజరైన 35 మంది–100 శాతం ఉత్తీర్ణత సాధించారని వారిలో యం. హాసిని 590 మార్కులు,వి.రాజేశ్వరి 584, ఏ లిఖితాశ్రీ 580,జాహ్నవి 577, షేక్.కౌసర్ 577, పి.సమీర్ ఖాన్ – 575, వై.హేమ గోపి రెడ్డి 571, షేక్.సమీరా 569,ఎస్ ఆర్ శ్రావణి 567,జే. గోపాల్ రెడ్డి, 563,బి.సుజిత 561 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు.550 కి

2లో

## జమ్ము ఉగ్ర దాడి మృతులకు కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సంతాపం

**మొదటి పేజీ తరువాయి**

అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్ 23):జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిలో పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన ఘటనను కిట్స్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ తీవ్రంగా ఖండించింది. ఈ దారుణమైన ఘటనలో మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కిట్స్ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు, సిబ్బంది అందరూ తమ తమ స్థానాలలో రెండు నిమిషాల మౌన ప్రార్థన చేశారు.ప్రతి ఒక్కరూ సంఘీభావంగా ముందుకు వచ్చి బాధిత కుటుంబాలకు మద్దతుగా నిలిచారు. ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండిస్తూ భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకూడదని ఆకాంక్షించారు.

## వక్ఫ్ సవరణ చట్టం సారాంశ వివరణ కరపత్రాల విడుదల

**మొదటి పేజీ తరువాయి**

పట్టిస్తున్నారని ఆమె అన్నారు. కొంత భూమి బడా ముస్లింరాజకీయ నాయకుల చేతుల్లో ఉంచుకొని వారే బెనిఫిట్ పొందుతూ పేద ముస్లిమ్స్ కు చెందిన అన్యాయం చేస్తున్నారని ఈ చట్టం అమలైతే అందరికీ సమాన న్యాయం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ ఎస్ సరోజిని, బొంతల కృష్ణ, దేవి శెట్టి చంద్రశేఖర్, చిన్నయ్య, పి ఆంజనేయులు, శివప్రసాద్, మీరావలి, భాష, రామకృష్ణ మద్దెల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 10 వ తరగతి ఫలితాలలో ఓం సాయి వికాస్ విద్యానికేతన్ విద్యార్థుల విజయభేరి

**మొదటి పేజీ తరువాయి**

పైగా మార్కులు 11మంది,500 కి పైగా మార్కులు 23మంది సాధించారని, అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి వి శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ వై.చలమయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం స్వీట్స్ పంచి అభినందనలను తెలియజేశారు.




## 10 ఫలితాలలో జడ్ పి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రభంజనం



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్23): మార్చి నెలలో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల నుండి 254 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందులో 222 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొంది 87 శాతం తో అగ్రస్థానంలో నిలిచారనీ హెచ్ యం మునగాల చంద్రశేఖరరెడ్డి తెలిపారు. చెప్పల్లి శ్రీ హర్షసాయి 582 మార్కులతో మొదటి స్థానాన్ని.. కోట్ల వెంకట శివారెడ్డి 568 మార్కులతో ద్వితీయ స్థానాన్ని.. షేక్. ఖాసింవలి 564 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించినట్లు తెలిపారు.మొదటి స్థానంలో నిలిచిన చప్పల్లి శ్రీ హర్ష సాయి ని..వారి తండ్రి పాఠశాల మేనేజిమెంట్ కమిటీ సభ్యులు చప్పల్లి నారాయణను పాఠశాల ఉపాధ్యాయులు..సిబ్బంది ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పట్ల సమాజంలో నమ్మకం,విశ్వాసం.. విశ్వసనీయత పెంపొందించేందుకు ఈ ఫలితాలు ఉపయుక్తంగా ఉంటాయని.. తల్లి తండ్రులు ప్రభుత్వ పాఠశాలల పట్ల విశ్వాసాన్ని ఉంచి తమ పిల్లలను చేర్పించి వారి బంగారు జీవితానికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు.మొత్తంగా 49 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించి విజయ దుందభి మోగించారనీ, సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులను..సిబ్బందిని హెచ్ యం, పలువురు అభినందించారు.

## పది ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ



అగ్నిన్యూస్,పెద్దారవీడు(ఏప్రిల్23):మండలంలో పదో తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఉపాధ్యాయులు ఉత్తమ బోధన అందజేయడంతో పాటు విద్యార్థులను పరీక్షలకు పూర్తిస్థాయిలో సన్నద్ధం చేశారు. దీంతోపాటు తల్లిదండ్రుల ప్రత్యేక పర్యవేక్షణతో పట్టుదలతో చదివిన పిల్లలు అత్యుత్తమ ఫలితాలు సాధించారు.ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మెరుగైన మార్కులతో సత్తా చాటారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంఈఓ శ్రీనివాసులు, బీ చెర్లోపల్లె ఉన్నత పాఠశాల హెచ్ఎం రత్న శంకర్ నాయక్ ,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు. పదవ తంగతి పరీక్ష ఫలితాల్లో ఈ ఏడాది మండల పరిధిలోని దేవరాజు గట్టు చెందిన జెడ్పీ పాఠశాలకు చెందిన ఎం పూజిత 579 మార్కులు సాధించింది. జడ్పీ హై స్కూల్ ఓబులక్కపల్లి, స్థానికవరం పాఠశాలకు చెందిన ఎస్.కె.ఆశ్రున్నియా 574, సర్మద 574 మార్కులు సాధించారు.పెద్దారవీడు జడ్పీ హైస్కూల్ ఏ.యజ్ఞేష్ 563, వైడిపాడు జడ్పీ హైస్కూల్ చెందిన సుమ శ్రీ 561, గొబ్బూరు జడ్పీ హై స్కూల్ చెందిన కే .లక్ష్మి కి 559,, మద్దల కట్ట జడ్పీ హైస్కూల్ కి చెందిన బి. వి.సాత్విక్ రెడ్డి 555, సుంకేసుల జడ్పీ హైస్కూల్ చెందిన ఏ, కావ్య 549, పెద్దారవీడు కేజీబీవి .హైస్కూల్లో చెందిన వై.ఝాన్సీ 547, బీ.చేర్లో పల్లె జడ్పీ హైస్కూల్ చెందిన దార. శ్రీ వర్షిని 534, కలనుతల జడ్పీ హైస్కూల్ చెందిన కె .ప్రణవి 532 మార్కులను సాధించారు అని ఎంఈఓ. శ్రీనివాసులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండలటిడిపి మాజీఅధ్యక్షులు గొట్టం శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడులకు నిరసనగా కొవ్వొత్తులతో నిరసన





అగ్ని న్యూస్, తాడేపల్లి (ఏప్రిల్ 23): జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాదుల దాడులకు నిరసనగా రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు వైయస్ జగన్ ఆదేశాలతో ఉగ్రవాదుల దాడుల్లో చనిపోయిన వారీ ఆత్మకు శాంతి కలగాలని తాడేపల్లి లో కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్నారు. శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్, సజ్జల రామ కృష్ణ రెడ్డి, మాజీ ఎంపీ నందిగం సురేష్, వైస్సార్సీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కొలుకుల యాంపీపీస్ పాఠశాలకు
# జారుడుబల్ల బహుకరణ



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్23): మండలంలోని కొలుకుల యంపిపియస్ పాఠశాలకు విద్యార్ధులు ఆడుకొనుటకు అవసరమైన జారుడుబల్ల ను ఆగ్రామస్థుడై గర్రెవెంకట సుబ్బయ్య దంపతుల జ్ఞాపకార్ధం వారి కుమారుడు గర్రె బ్రహ్మయ్య దంపతులు సుమారు 40000 ఖర్చుతో ఏర్పాటు చేయటం అందరికీ ఆదర్శనీయమనీ యంఇఓ ఆంజనేయులు తెలిపారు. ప్రతీ ఒక్కరూ సమాజంలో మన పిల్లలు చదువుకునే పాఠశాలలు,మనం పుట్టి పెరిగిన గ్రామాలకు స్వచ్ఛందంగా సేవ చేయటంఒక మహాభాగ్యంగా నిర్దేశించు కోవాలన్నారు. ప్రభుత్వం ఎన్నో పథకాలు రూపొందించినప్పటికీ ప్రజల భాగస్వామ్యం తోనే అవి కార్యరూపంతో పాటు మంచి ఫలితాలు యిస్తాయన్నారు. గతంలో కూడా అప్పారావు దంపతులు సరస్వతీ దేవి విగ్రహం ఏర్పాటు చేసినట్లు యం ఈ ఓ తెలిపారు. విద్యార్ధుల పట్ల గర్రె బ్రహ్మయ్య దంపతులు చూపిన ప్రేమానురాగాలు వెలకట్టలేనివనీ సహృదయంతో జారుడుబల్ల ఏర్పాటు చేసినందులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఛైర్మన్ బలిజేపల్లి ప్రసాద్, యంఇఓ ఆంజనేయులు లు పూలదండ, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యంఇఓ తో పాటు ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ,ఉపాధ్యాయురాలు ఇందిర,సిఆర్ యంటీ హనుమానాయక్, మూర్తి, బ్రహ్మయ్య కుమారుడు గర్రె శ్రీనివాసరావు భార్గవి దంపతులు , మనువడు గర్రె లిరీష్ విద్యార్ధులు పాల్గొన్నారు.



# పర్యాటకులపై కాల్పులు అత్యంత హేయమైన చర్య

### బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బిజెపి యువ మోర్చ రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ జి వి రెడ్డి

అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్23): జమ్మూ కాశ్మీర్‌లోని బైసరన్, పహల్గామ్, అనంత్‌నాగ్‌లలో అమాయక పర్యాటకులు, స్థానికులపై మంగళవారం జరిగిన ఉగ్రదాడిని బిజెపి యువ మోర్చ రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ జీవి రెడ్డి తీవ్రంగా ఖండించారు. దీనిని హేయమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం అయన మార్కాపురంలో మాట్లాడుతూ 26 మంది అమాయకుల ప్రాణాలను బలిగొన్న, అనేక మందిని గాయపరిచిన సంఘటన అనాగరిక చర్యఅన్నారు. మానవత్వం, శాంతి, కాశ్మీర్ ఆతిథ్య స్ఫూర్తిపై దాడిగా ఆయన పేర్కొన్నారు. బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నామన్నారు. నాగరిక సమాజంలో ఇటువంటి హింసకు స్థానం లేదన్నారు. అత్యంత హేయమైన దాడికి పాల్పడిన హంతకులు, వారి వెనుకవున్న వారిని న్యాయస్థానం ముందుకు తీసుకు రావాలన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జమ్మూ కాశ్మీర్ ప్రజలతో సంఘీభావంగా భారత్ ఐక్యంగా నిలుస్తుందన్నారు.

## పేదల ఆకలి తీర్చటం భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశయం

### దాతల సహకారం మరువలేనిది




అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్23): పట్టణంలోని శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం కుంట నందు దుగ్గా రాజశేఖర్ రెడ్డి వారి స్నేహితుల ఆర్ధిక సహకారంతో బుధవారం భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి పిడతల రమేష్ రెడ్డి, డిగ్రీ లెక్చరర్ పంట శివమల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం నందు ప్లాస్టిక్ రహిత భోజనం ఏర్పాటు చేయడం పేదల ఆకలి తీర్చడం చాలా గొప్ప విషయం అన్నారు. కాశి నాయన జీవించిన కాలంలో పురాతన దేవాలయాలు అభివృద్ధి చేస్తూ అక్కడ భోజనాలు ఏర్పాటు చేసేవారన్నారు. అదే పరంపరలో ప్రస్తుతం కూడా కాశినాయన ఆశ్రమం దగ్గరగా నిరంతరం ప్రతి బుధవారం భోజనం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. ప్రతి బుధవారం భోజనానికి ఆర్ధిక సాయం అందిస్తున్న దాతలకు, భోజనం ఏర్పాటు కోసం కృషి చేస్తున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులను కమిటీ వారిని అభినందించారు. దాతలు అధిక సంఖ్యలో ఆర్థిక సాయం అందించి పేదల ఆకలి తీర్చటం మహాభాగ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి, సంఘసేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు, వేమారెడ్డి తపోవనం వ్యవస్థాపకులు పూనూరు హనుమంత రెడ్డి, తంబళ్లపల్లె మాజీ సర్పంచ్ వైజా రమణమ్మ, బైరెడ్డి బాలిరెడ్డి,ఎన్ టి వి విలేకరి కాశిరెడ్డి,రాచర్ల సూర్య విలేకరి గిద్దలూరు కాశయ్య, రాచర్ల విశాలాంధ్ర విలేఖరి కాకి అంకయ్య, ఈదుల వెంకట్రాంరెడ్డి, ఆర్టీసీ విశ్రాంత కంట్రోలర్ వెంకటేశ్వర్లు, టీ కొట్టు నారాయణమ్మ కిరాణం కొట్టు లక్ష్మీదేవమ్మ కాశి నాయన భక్తురాలు లక్ష్మీనరసమ్మ, నారాయణమ్మ, లెక్చరర్ పాలకొలను రవీంద్రారెడ్డి, తదితరులు భగవాన్ కాశినాయన భక్తులు పాల్గొన్నారు.




## 10 ఫలితాలలో చైతన్య విద్యార్థుల ప్రభంజనం

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్23): పదో తరగతి పరీక్షలలో విద్యార్థినీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పదవ తరగతి ఫలితాల్లో సత్తాచాటారు. పాఠశాలలో చేకూరి నాగసాయి వెంకట హాసిని 582 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. 578 మార్కులతో పల్లవి, 577మార్కులతో లక్ష్మి భువన ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల కరెస్పాన్డెంట్ తంబూర లక్ష్మీశ్వరి, పాఠశాల అధ్యాపకులు అభినందించారు. పాఠశాలలో 30 మంది పదో తరగతి పరీక్షలకు హాజరైతే 30 మంది ప్రథమ స్థానం నిలవడం మన పాఠశాల గొప్పతనమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. భవిష్యత్తులో ప్రతి ఒక్కరు అత్యున్న స్థాయికి రావాలని ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

## విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు




వైద్యాధికారి జగదీష్

అగ్నిన్యూస్,పెద్దారవీడు(ఏప్రిల్23):విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని వైద్యాధికారి జగదీష్ తెలిపారు.మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బద్వీడు చెర్లోపల్లి లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను వైద్యాధికారి డాక్టర్ జగదీష్ తనిఖీ చేసరు.ఈ సందర్భంగా డాక్టర్ జగదీష్ ఓపి రికార్డ్స్, మధుమేహ వ్యాధిగ్రస్తుల వివరాలు అదేవిధంగా గర్భవతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డ్స్ తనిఖీ చేసి అనంతరం ఎంల్ హె చ్ పీ స్మైలీ కి తగు సూచనలు సలహాలు ఇచ్చరు . అంతే కాకుండా గ్రామంలోని గర్భవతులను గుర్తించి నమోదు చేయాలని ఎఫ్ ఆర్ ఎస్ ను తగిన సమయంలో వెయ్యాలని ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు తప్పకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించివారి శాంపిల్స్ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు పంపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హరినాథ్ సూపర్వైజర్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## 10 ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన ఓబులక్కలపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు.



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించిన ఉపాధ్యాయ,ఉపాధ్యాయునీ లు...

అగ్నిన్యూస్,పెద్దారవీడు(ఏప్రిల్23):విద్యాశాఖ బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో పెద్దారవీడు మండల పరిధిలోని ఓబులక్కలపల్లి గ్రామం జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. పాఠశాల మొదటి స్థానం 574 మార్కులతో అశ్రుఫనిసా,రెండవ స్థానం ప్రవీణ్ కుమార్,మూడవ స్థానం లుహవిల సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు, ఉపాధ్యాయ ఉపాధ్యాయునీలు ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. జీవితంలో ఉన్నత స్థాయికి వారు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ చెరుకూరి గోవర్ధన్, పిజి బి వరప్రసాద్, మ్యాస్ వెంకటేశ్వర్లు, ప్రసన్నదేవి, సుగుణలత, మహాలక్ష్మి, లావణ్య, సుజాత, జ్యోతి,అంజిరెడ్డి,శ్యామలమ్మ, రమేష్ బాబు,శ్రీనివాసులు,దేవా నాయక్, శ్రీనివాసులు, సంజీవరావు, కళాధర్ విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 10వ తరగతి ఫలితాల్లో అరుణోదయ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్23): ఈ ఏడాది 2024-2025 వ సంవత్సరానికి ఏప్రిల్ లో జరిగిన 10వ తరగతి పరీక్షలో గిద్దలూరు లోని అరుణోదయ హై స్కూల్ విద్యార్థుల విజదుందుబి మ్రోగించారు. షేక్. సల్మా, వై.సాయి దీపక్ ఇద్దరు 589 మార్కులతో స్కూల్ ప్రథమ స్థానం, షేక్.నాయబ్ రసూల్ ద్వితీయస్థానం 580, షేక్ మహమ్మద్ షాహిద్ 578 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. 14మంది విద్యార్థులు 550 మార్కులు పైగా, 29 మంది విద్యార్థులు 500 మార్కులు పైగా సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన సల్మా, సాయి దీపక్ లను పాఠశాల కరస్పాండెట్ జింక చంద్రశేఖర్ అభినందనలు తెలియచేశారు. ఇలాగే కళాశాల చదువులో కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.విద్యార్థులకు క్రమశిక్షణ తో కూడిన విద్య నంది%శీ%చి మంచి మార్కులు సాధించేందుకు కృషి చేసిన విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయా బృందానికి అభినందనలు తెలియచేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## పహల్గామా ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి




అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్23):

జమ్మూ కాశ్మీర్ లో పహల్గాం యాత్రికులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ తీవ్రంగా ఖండించారు.గిద్దలూరు పట్టణంలో బుధవారం సాయంత్రం ఉగ్ర మూకల దాడిలో మరణించిన వారికి సంతాప సూచకంగా శాంతి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయ్ శంకర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేయాలని కోరారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ మాట్లాడుతూ 370 ఆర్టికల్ రద్దు తర్వాత జమ్మూ కాశ్మీర్ లో పర్యటక రంగం అభివృద్ధి చెందడాన్ని జీర్ణించుకోలేని పాకిస్థాన్ ఉగ్రవాదులను ప్రేరేపించి పర్యాటకులను చంపడం పిరికి పంద చర్యగా భావించారు. పాకిస్థాన్ పై తీవ్రమైన చర్యలు తీసుకోవడం ద్వారా ఉగవాదానికి సరైన గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో హిందూ సంఘాల నాయకులు పోలంరెడ్డి బాలకృష్ణారెడ్డి, చేరెడ్డి ఎర్రారెడ్డి,శివపురం మురళీకృష్ణ, ఆర్ ఎస్ ఎస్ జిల్లా నాయకులు ఎస్ వి కృష్ణారావు, బిజెపి నాయకులు ముప్పూరి శ్రీనివాసులు పలువురు హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కుక్కల దాడి 15 గొర్రెలు మృతి



అగ్నిన్యూస్,తర్లుపాడు(ఏప్రిల్23): మండలంలోని గానుగపెంటలో కుక్కలు దాడి చేసిన గతంలో 15 గొర్రెలు మృతి చెందాయి. బాధిత రైతు అమ్మనబ్రోలు శ్రీను తెలిపిన వివరాల మేరకు బుధవారం దొడ్లో గొర్రెలను తోలి ఇంటికి వచ్చిన సమయంలో కుక్కలు దాడి చేసి చంపినట్లు తెలిపారు. సుమారుగా లక్ష రూపాయల నష్టం జరిగినట్లు వివరించారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



# ఉగ్రదాడి ఖండిస్తూ కొవ్వొత్తులతో జనసేన వీరమహిళల నిరసన



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్23): జమ్ము కాశ్మీర్ లోని బైసారన్ దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు తెగబడి 28 మందిని కాల్చివేయడాన్ని ఖండిస్తూ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆదేశాల మేరకు మార్కాపురం పట్టణం నందు జనసేన వీర మహిళలు పిన్నెబోయిన లక్ష్మీ రాజ్యం, పూజా లక్ష్మీ, వాసవి ప్రియా, బాలబాయి ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, బెల్లంకొండ రామకృష్ణ, కంబం వెంకట రమణ, షఫీ, బట్టగిరి మురళిదర్ రెడ్డి, శివ సింగ్, నాగార్జున, పిచ్చయ్య, శ్రీను, జనసేన వీర మహిళలు పాల్గొన్నారు.

# మెరిసిన ప్రభుత్వపాఠశాల విద్యా ఉషా కిరణాలు







అగ్నిన్యూస్,తర్లుపాడు(ఏప్రిల్23):10ఫలితాలలో మండలంలోని కలుజువ్వలపాడు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని ముత్తూరి ఆశ్లేష 589 మార్కులు సాధించిమొదటి స్థానంలో నిలిచింది.రెండవ స్థానం చెన్నారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని గోగిరెడ్డి వెంకట నీలా 585 మార్కులు, మూడవ స్థానం చెన్నారెడ్డి పల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని కొట్టం శశి ప్రియ 577 మార్కులు సాధించారు. మండలం మొత్తం 396 మంది 10వతరగతి పరీక్ష రాయగ 326 మంది ఉత్తీర్ణత సాధించగా 82.32%గా ఉంది. 70 మంది ఉత్తీర్ణత సాధించలేదు. 100% ఉత్తీర్ణతతో నాగేళ్ల ముడుపు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 10 మందికి 10 మంది అర్హత సాధించారు.97% ఉత్తీర్ణత కస్తూరిభ పాఠశాల కలుజువ్వలపాడు పాఠశాల,పోతలపాడు జిల్లాపరిషత్ పాఠశాల 95% ఉత్తీర్ణత, 48 మందికి 46 మంది పాస్ 500 మార్కులు పైగా 11 మంది సాధించారు.తర్లుపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ ఫస్ట్ 576 మాదాల సురేష్ మొత్తం 77 మందికి 58 ఉత్తిర్నత సాధించగా 19 మంది తప్పినారు 75.3% 500 పైగా 9 మందికి వచ్చాయి.తర్లుపాడు లూథరన్ పాఠశాల 15 మందికి 12 మంది ఉత్తిర్నత 80% పాఠశాల మొదటి స్థానం 521మార్కులు సాధించారు.చెన్నారెడ్డి పల్లి జిల్లాపరిషత్ పాఠశాల 27 మందికి 22 మంది ఉత్తిర్నత అవ్వగ 81% 500 మార్కులు పైగా 8 మందికి వచ్చాయి.తుమ్మలచెరువు జిల్లాపరిషత్ పాఠశాల 59 మందికి 40 మంది ఉత్తిర్నత సాధించగా 19 మంది తప్పినారు. 67% 539 స్కూల్ ఫస్ట్, మిర్జెపేట జిల్లాపరిషత్ పాఠశాల 37 మందికి 29 మంది ఉత్తీర్ణత సాధించగా 78%, స్కూల్ ఫస్ట్ రాజరాపు ప్రవళిక 565 మార్కులు సాధించారు. తాడివారిపల్లి జిల్లాపరిషత్ పాఠశాల 26 మందికి 22 మంది ఉత్తిర్నత సాధించగా 84% స్కూల్ ఫస్ట్ 549 మార్కులు సాధించారు.



# గుర్తుతెలియని వ్యక్తి మృతి



అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 23): మండలం లోని దరిమడుగు గ్రామం ఏ వన్ గ్లోబల్ కళాశాల సమీపంలో బుధవారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. అతని వయసు సుమారుగా 70 సంవత్సరాలు ఉంటుంది అని పోలీసులు తెలిపారు. గ్రామీణ పోలీసులు అక్కడికి చేరుకొని స్థానికులను వివరాలు సేకరించగా మృతి చెందిన వృద్ధుడు ఉదయం నుండి ఆ ప్రాంతంలో తిరుగుతూ వడదెబ్బకు మృతి చెందినట్లుగా సమాచారం ఇచ్చారు అని అన్నారు. మృతుని ఆచూకీ తెలిసినవారు మార్కాపురం గ్రామీణ పోలీస్ స్టేషన్ నందు 9121102183 సంప్రదించవలసినదిగా గ్రామీణ ఎస్సై అంకమ్మరావు తెలిపారు.

# జడ్పీ బాలికల పాఠశాల కు 590 మార్కులు




అగ్ని న్యూస్, మార్కాపురం (ఏప్రిల్ 23): పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని వైవిటి చంద్రిక 590 మార్కులతో చరిత్ర సృష్టించింది. అలాగే తస్లీమా ఫిర్దౌస్ 588 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 278 మంది పరీక్ష కి హాజరు కాగా 251 మంది ఉత్తీర్ణత సాధించారు అని హెచ్ ఎం తెలిపారు. ఫలితాలు వచ్చిన సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పట్టణం లో ర్యాలీ నిర్వహించారు.



## 10 వ తరగతి ఫలితాలలో వివేకానంద విద్యార్థుల విజయభేరి!

అగ్ని న్యూస్, మార్కాపురం (ఏప్రిల్ 23):

10 వ తరగతి పరీక్ష ఫలితాలలో శ్రీ వివేకానంద విద్యాపీఠం తిరుగులేని ఫలితాలు సాధించి తన సత్తా చాటుకుంది. పరీక్ష కు హాజరైన 66 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.పూజారి మనోజ్ఞ 591,పచ్చ వ శ్రీలక్ష్మి 587,లగుమరపు భవ్య శ్రీ 585, జోష్ణవి దుర్గ 585 మార్కులు సాధించారని కరస్పాండెంట్ దేవిశెట్టి చంద్ర శేఖర్ తెలిపారు.550 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు- 23 మంది ఉన్నారు అని,500 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 47 మంది ఉన్నారు అని అన్నారు.పాఠశాల 10వ తరగతి యావరేజ్ మార్క్ 511 గా ఆయన చెప్పారు.ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల కమిటీ ప్రెసిడెంట్ సముద్రాల కోటేశ్వరరావు, సెక్రటరీ దేవిశెట్టి చంద్రశేఖర్, ట్రెజరర్ బొంతల వెంకట సుధాకర్ రావు, ప్రిన్సిపాల్ రావిక్రింది మల్లికార్జున, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.




## ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని సాత్విక కి 591 మార్కులు



అగ్ని న్యూస్, మార్కాపురం (ఏప్రిల్ 23): మండలం లోని మిట్టమీద పల్లె ఎపి మోడల్ స్కూల్ విద్యార్థిని బొప్పరాజు సాత్విక పది ఫలితాల్లో 591 మార్కులు సాధించి రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా సాత్వికను మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు అభినందించారు.ఈ విద్యార్థిని మార్కాపురం పట్టణానికి చెందిన కొండయ్య,కాశీ వెంకట లక్ష్మి ల కుమార్తె.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)